# వారంటీలేని గ్యారెంటీలను నమ్మద్దు

- అభివృద్ధిని చూసి కారుకు ఓటేయండి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతి
- మళ్లీ గెలిపిస్తే మరింత ప్రగతి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లిలో రోడ్‌షో
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన జనం



పెద్దపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి/పెద్దపల్లిటౌన్ నవంబర్ 26: వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మవద్దని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. తొమ్మిదన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. బంగారు బాతులాంటి బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. మోసపోతే గోసపడతామని చెప్పారు. ఆదివారం పెద్దపల్లిలోని 2, 3, 4, 5, 11, 18 వార్డుల్లో రాష్ట్ర సివిల్ సప్లయాస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే దాసరి రోడ్‌షో నిర్వహించారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ స్థిరమైన పాలన, సుస్థిర అభివృద్ధి సాధ్యమన్నారు. అనతికాలంలో తెలంగాణను దేశానికే దిక్సూచిగా నిలిపిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఇప్పుడు కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి చరిత్ర మీకందరికీ తెలుసన్నారు. గతంలో ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పేదల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. ఇప్పుడు తప్పుడు వాగ్దానాలతో ముందుకు వచ్చి ప్రజలను గోల్‌మాల్ చేసేందుకు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆయన తీరు కన్నతల్లికి అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తాడన్నట్లున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అచ్చేది లేదు..ఆయన గెలిచేది లేదన్నారు. గతంలో తాగునీటి కోసం మహిళలు కంచెరబావివద్ద బార్లు తీరే దుస్థితి ఉండేదన్నారు. తాను ఇక్కడి ప్రజల తాగునీటి గోస తీర్చానని చెప్పారు. ప్రస్తుతం ఇంటింటికీ శుద్ధ జలం అందిస్తున్నామన్నారు. అలాగే పెద్దపల్లిని జిల్లాగా ఏర్పాటు చేయించి పాలనను చేరువచేశానని చెప్పారు. అలాగే అన్ని హంగులతో సమీకృత కలెక్టరేట్‌ను నిర్మించుకున్నామన్నారు. పెద్దపల్లిలో ప్రధాన రహదారులన్నీ నాలుగులేన్ల తారు రోడ్లుగా మారాయని, ఎల్లమ్మ గుండమ్మ చెరువును మినీ ట్యాంక్ మార్చి, సకల సౌకర్యాలు, అధునిక హంగులతో చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్స్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేశామని, బోటింగ్ సౌకర్యం కల్పించామని, అన్నింటికీ మించి ఎల్లమ్మగుండమ్మ చెరువులో ఏడాది పొడువున నీళ్లుండటంతో భూగర్భ జలాలు పెరిగాయనే విషయాన్ని మరిచిపోరాదన్నారు. పెద్దపల్లి జిల్లా సహజ వనరుల ఖిల్లాని, పెద్దపల్లి జిల్లాకు ఒక వైపు గోదావరి నది, మరో వైపు మానేరు నదులు ఉన్నాయని, కానీ సమైక్య పాలనలో నిర్జీవంగా ఉన్నాయని, బీఆర్ఎస్ పాలనలో సజీవ నదులుగా మారాయన్నారు. తనను మళ్లీ గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి, వైస్ చైర్ పర్సన్ సుల్తానామొబిన్, సీనియర్ నేతలు సత్యనారాయణరెడ్డి, వేములు రామ్మూర్తి, ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్, పెద్దపల్లి కౌన్సిలర్లు శ్రీనివాస్, పస్తం హన్మంతు, లైశెట్టి భిక్షపతి, గాదె మాధవి, పూదరి చంద్రశేఖర్, పైడ పద్మరవి, పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, నాయకులు శ్రీధర్, వెంకటేశ్, వైద శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్, ఖదీర్‌ఖాన్ పాల్గొన్నారు.

### చేరికల జోరు..శ్రేణుల్లో హుషారు..

పెద్దపల్లి 3వ వార్డుకి చెందిన బీజేపీ పట్టణ కార్యదర్శి రావుల జీవన్ ప్రకాష్ రెడ్డి, తన అనుచరులు వంశీ కృష్ణ, రాంబాబు, ఓదెలు, నాగరాజు, సాత్విక్, రమేశ్, మనోజ్, తరుణ్, వంశీ, అజయ్, సాయి, సంపత్, రాజు, అనిల్, రంజిత్ రెడ్డి, సంపత్, శీను, సాయి కృష్ణ, సతీష్, హరీష్, కుమారస్వామి, శివ, రవి, నవీన్, జితేందర్ రెడ్డి, శ్రీకాంత్, సతీష్, కళ్యాణ్, రిత్విక్, భరత్ కుమార్, జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షుడు ఉప్పుల నరసింహాచారి, కుందూరు శంతన్ రెడ్డి, మిల్లర్ యూనియన్ అధ్యక్షుడు మనుమాండ్ల నాంపల్లి, ఓదెల మండలం ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ పెద్ద స్వామి, యాదవ సంఘం ప్రెసిడెంట్ చేగొండ శ్రీనివాస్ యాదవ్, సుల్తానాబాద్ మండలం సుద్దాల నుంచి బీఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, కల్వల అన్వేష్, కల్వల శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సుగుణాకర్, శ్రీధర్, అనిల్ అరవింద్, సుజిత్, దిలీప్‌తో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఇక్కడ సర్పంచ్ కాసర్ల అంజలి అనంతరెడ్డి, ఎంపీటీసీ నిర్మల ఓదెలు, మాజీ ఎంపీటీసీ సంపత్, మాజీ సర్పంచ్ న్యాతరి రాజయ్య, బాలసాని శ్రీనివాస్, రంగు రవికుమార్, రంగు సదయ్య , తిరుపతి, మల్లయ్య ఉన్నారు.



అంతర్గాం: మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కన్నీళ్లే

- సీఎం కేసీఆర్ పేదల ఆశాజ్యోతి
- బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- రామగుండం, అంతర్గాం మండలంలో ప్రచారం

గోదావరిఖని, నవంబర్ 26: కాంగ్రెస్‌కు ఓటేస్తే పేదలకు కన్నీళ్లేనని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తూ పేదల పాలిట ఆశాజ్యోతిగా సీఎం కేసీఆర్ నిలిచారని రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ 28,29, 37 డివిజన్లలో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను, మేనిఫెస్టోను వివరించారు. ఆయన మాట్లాడుతూ 55 యేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం చీకటిమయమైందన్నారు. ఏలాంటి సంక్షేమం లేకుండా ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడిపారని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ పథకాలను అమలు చేశారన్నారు. సింగరేణిలో వారసత్వ హక్కును పునరుద్ధరించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. రామగుండంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని అన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, బీమా వసతి, సౌభాగ్య లక్ష్మీ సంక్షేమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కౌశిక హరి, నడిపెల్లి అభిషేక్, కార్పొరేటర్లు పెంట రాజేష్, కొమ్ము వేణు, ఇంజపురి పులేందర్, నాయకులు విజయ్, చెల్కలపల్లి శ్రీనివాస్, సురేష్, నూనె శరత్, నీలారపు రవి, బాబు, మైస రవి, రవి, శ్రీకాంత్, కిశోర్, తిరుమల్, శ్రీను, సాగర్, చింటూ, ఉదయ్, సురేష్, మల్లేశ్, శ్రీను, రామలక్ష్మి, మానిక, అరుణ, పద్మ, మైస రాజేశ్, మండ రమేశ్, బొల్లెన శ్రీధర్, రాజు పాల్గొన్నారు. అనంతరం 300 మంది పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు.

### క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి..

క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక మార్కండేయ కాలనీలో క్రిస్టియన్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణలోని అన్ని కులాలను అన్ని మతాలను సమానంగా చూస్తున్నారని వారికి తగిన గౌరవాన్ని ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. రామగుండంలో కోటి రూపాయలతో క్రిస్టియన్ల భవన నిర్మిస్తానని హామీ ఇచ్చారు. క్రిస్టియన్ సంఘాల నాయకులు ప్రకాష్, జమ్మి బాబు, దివాకర్, లాజరస్, దయానంద్ గాంధీ పాల్గొన్నారు.

### దీవించి అసెంబ్లీకి పంపించండి

అంతర్గాం, నవంబర్ 26: మీ కుటుంబంలో ఒక్కడిగా నేను మీవెంటనే ఉంటున్న దీవించి అసెంబ్లీకి పంపించాలని రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం రాత్రి అంతర్గాం మండలం ముర్మూర్, ఎల్లంపల్లి గ్రామంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రజలతో దర్ మమేకమయ్యారు. మీ ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా గెలిచి అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ వర్తింపునకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి నారాదాసు లక్ష్మణ్‌రావు, జడ్పీటీసీ ఆముల నారాయణ, కౌశికహరి, సర్పంచ్‌లు బాదరవేని స్వామి, ధర్మాజీ కృష్ణ, నేతలు కౌశికహరి, తిరుపతి నాయక్, గోపు కొమురయ్య, చిలుక కొమురయ్య, గోపు ఐలయ్యయాదవ్, జిల్లా కోఆప్షన్ మెంబర్ దివాకర్, మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్ పాషా తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిలో మనమే ముందంజ

- గ్రామాల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి
- కారుగుర్తుకే ఓటేద్దాం.. మరింత అభివృద్ధికి దోహదపడుదాం
- రాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర రావు
- ధర్మపురి అభ్యర్థికి మద్దతుగా మద్దునూర్‌లో ప్రచారం



వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎంపీ దామోదర్‌రావు

ధర్మపురి, నవంబర్26: సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధిలో అగ్రస్థాన నిలిచిందని రాజ్యసభ సభ్యుడు, నమస్తే తెలంగాణ సీఎండీ దీవకొండ దామోదర్ రావు పేర్కొన్నారు. ఆదివారం స్వగ్రామమైన బుగ్గారం మండలం మద్దునూర్‌లో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి గ్రామస్తులతో ఆప్యాయంగా మాట్లాడారు. గ్రామానికి చేరుకున్న ఎంపీకి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. మద్దునూర్ అభివృద్ధికి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి రూ.18కోట్లు కేటాయించగా, గ్రామం లో జరుగుతున్న అభివృద్ధిపై ఆరా తీశారు. ఈనెల 30న గ్రామస్తులంతా కారు గుర్తుకే ఓటే సి గ్రామా న్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు దోహద పడాలన్నారు. దేశంలోని మరే రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలను పకడ్బం దీగా అమలు చేసి పల్లెల రూపురేఖలు మార్చా రన్నారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల నిర్వహణకు కూడా సరిపోక పోవడం తో గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా నిధులు మంజూ రుచేస్తున్నదని చెప్పారు. దీని ఫలితంగానే అన్ని పల్లెల్లో మౌలిక సదుపాయాలు అందుబాటు లోకి వచ్చి అభివృద్ధిలో తెలంగాణ పల్లెలు దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచాయన్నారు. పల్లె లు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు.

### మద్దునూర్ ప్రగతిపై దృష్టి

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన తర్వాత దామోదర్‌రావు తన సొంతూరు మద్దునూర్‌కు ఏమైనా చేయాలని సంకల్పించి గతేడాది జూన్ 22న సీఎం కేసీఆర్‌ను కలిసారు. మద్దునూర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయగా, సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి అదే రోజు అప్పటి కలెక్టర్ రవితో ఫోన్లో మాట్లా డారు. మద్దునూర్ ప్రగతిపై ఆరాతీశారు. వెంటనే గ్రామాన్ని సందర్శించి, గ్రామ ప్రజలతో మాట్లాడి గ్రామం లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను నివేదించాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు అదే రోజు కలెక్టర్‌తో పాటు జిల్లా అధికార యంత్రాంగం దాదాపు 3గంటల పాటు మద్దునూర్‌లో పర్యటించారు. ప్రతి వార్డును సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి చేపట్టాల్సిన పనులను గుర్తించి నివేదికలు తయారు చేసి ముఖ్య మంత్రి కార్యాలయానికి పంపారు. ఈ మేరకు రూ.18కోట్ల నిధులతో పనులు కొన్ని టెండర్లు పూర్తి కాగా, మరికొన్ని ప్రగతిలో ఉన్నాయి. రూ.17కోట్లతో రాయపట్నం నుంచి వెనుగ మట్ల డబుల్ రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయి. అలాగే గ్రామంలోని పలు వీధుల్లో రూ.కోటితో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయి. గ్రామంలో తన సొంత ఖర్చులతో మూడెకరాలను భూమిని కొనుగోలు చేశా రు. ఆ స్థలంలో అధునాతన సౌకర్యాలతో ఉన్నత పాఠశాల భవనాన్ని నిర్మించి గ్రామానికి అందజేయబోతున్నారు. ఈ పనులకు సంబంధించి గ్రామస్తులతో చర్చిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. 'నేను ఈ గ్రామ బిడ్డను. గ్రామ ప్రజలకు ఏ అవసరం వచ్చినా, నన్ను సంప్రదించండి. అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందిస్తా' అని భరోసా ఇచ్చారు. ఆయన వెంట జడ్పీటీసీ బాధినేని రాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్య క్షులు గాలిపెల్లి మహేశ్, వైస్ ఎంపీపీ సుచేందర్ ఉన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే నాణ్యమైన కరెంట్

మంథని, నవంబర్ 26: సాగుకు 24గంటల పాటు నాణ్యమైన ఉచిత కరెంట్‌ను అందించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి అన్నారు. మంథనిలోని రాజగృహలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అన్ని ఇబ్బందులే ఉండేవన్నారు. చాలి చాలని కరెంట్‌తో రైతులు రాత్రి, పగలు అనే తేడా లేకుండా చేన్ల చుట్టూ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని తిరిగే పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే రైతులంతా కలిసి డబ్బులు జమ చేసుకొని మరమ్మతులు చేసుకునే సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. పొరపాటున ఆ పార్టీకి ఓటేస్తే ఉత్త కరెంటే మిగులుతుందని చెప్పారు. 2014లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. రైతు బంధు, రైతు బీమా, 24గంటల ఉచిత కరెంట్‌తో పండుగలా మార్చారన్నారు. కేసీఆర్ విప్లవాత్మక నిర్ణయాలతో నేడు రైతుల కుటుంబాల్లో సంతోషాలు నిండాయన్నారు. వ్యవసాయం బాగా పెరగడంతో పాటు భూముల ధరలకు కూడా రెక్కలు వచ్చాయన్నారు. నాడు ఆంధ్రాలో ఒక్క ఎకరం కొంటే తెలంగాణలో పదేకరాలు కొనేవారని.. సీఎం కేసీఆర్ వ్యవసాయంలో తీసుకువచ్చిన మార్పులు నేడు దానికి భిన్నంగా మారి పోయాయన్నారు. తెలంగాణ ఒక్క ఎకరం అమ్మితే ఆంధ్రాలో 10 ఎకరాలు కొనుగోలు చేసే పరిస్థితులు వచ్చాయన్నారు. ఏఎంసీ చైర్మన్ ఎక్కటి ఆనంతరెడ్డి ఉన్నారు.